క్లుప్తంగా

5 నుంచి శిక్షణ తరగతులు

వినుకొండ: పట్టణంలోని కొత్తపేట నందు గల తల్లి పిల్లల వైద్యశాల రోడ్డులో 3వ లైన్ నందు ప్రతిభా గాన కళా శిక్షణా కేంద్రం నందు ప్రఖ్యాత సంగీత గురువు పి. రాజు ఆధ్వర్యం లో మే 5వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు వేసవి సంగీత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 967625 9830 నంబరును సంప్రదించాలని రాజు సూచించారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

రొంపిచర్ల : రొంపిచర్లలో వేంచేసియున్న శ్రీ ఈదులమ్మ తల్లి ఆలయ 26వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం నిర్వహించారు. గౌడ కులస్తుల కుల దైవమైన శ్రీ ఈదులమ్మ తల్లి ఆలయాన్ని ఆ కులస్తులు అందంగా అలంక రించారు. ఆలయ పూజారి పేటేటి అంకారావు అమ్మవారిని అందంగా, ప్రత్యేకముగా అలంక రించి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం జరి గింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉద్యోగికి గాయాలు

నరసరావుపేటటౌన్: రోడ్డు ప్రమాదంలో మున్సిపల్ కాంట్రాక్ట్ ఉద్యోగికి గాయాలైన సం ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు వన్‌టౌన్ సీఐ ఎం.వి. చరణ్ సోమ వారం తెలిపారు. కంభంపాలెంకు చెందిన నం దిపాటి సుజాత మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ వర్కర్‌గా పనిచేస్తుంది. నాలుగు రోజుల క్రితం మల్లమ్మ సెంటర్ నుంచి బస్టాం డ్ వైపుకు ఓవర్‌బ్రిడ్జిపై నడిచి వెళ్తుంది. ఆ సమ యంలో అతి వేగంగా వచ్చిన ఆటో ఢీకొంది. సంఘటనలో తీవ్రంగా గాయపడ్డ ఆమెను సమీపంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలిం చారు. ప్రమాదానికి కారణమైన ఆటో డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో సోమవారం కేసు నమోదు చేసి నట్లు తెలిపారు.

ఆర్థిక మోసాలపై అప్రమత్తంగా ఉండండి

నరసరావుపేటటౌన్: సమాజంలో జరుగు తున్న ఆర్థిక మోసాలపై అప్రమత్తంగా ఉం డాలని వన్‌టౌన్ సీఐ ఎం.వి. చరణ్ తెలిపారు. సోమవారం విజయ కళ్యాణ మండపంలో వ్యాపారులకు నిర్వహించిన అవగాహన కార్య క్రమంలో ఆయన మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న ఆర్థిక, చిట్‌ఫండ్, ఆన్‌లైన్ మోసా లపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బ్యాంక్ మోసాలు, ఫేక్ స్కీంల గురించి వివ రించారు. అనధికార చిట్‌ఫండ్‌లలో సభ్యు లుగా చేరి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ లోకనాథం, ఎస్‌ఐలు అరుణ, లేఖా ప్రియాంక, పట్టణ ప్రముఖులు కపల వాయి విజయకుమార్, నాగసరపు సుబ్బరా యగుప్తా పాల్గొన్నారు.

డీఎస్సీకి అవకాశం కల్పించాలి

చిలకలూరిపేట: ఇంటర్,డిగ్రీ, పీజీ మార్కు లతో సంబంధం లేకుండా డీఎస్సీ పరీక్ష రాసే వారికి అవకాశం కల్పించాలని భారత రాజ్యాం గ పరిరక్షణ సమితి అధ్యక్షుడు సీహెచ్ సుబ్బారావు కోరారు. సమితి ఉద్యోగస్తుల ప్రత్యేక సమావేశం సోమవారం అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ నార్మలైజేషన్ విధానంలో మెరిట్ ఉన్నవారికి అన్యాయం జరగకుండా చూడాలన్నారు. డీఎస్సీ పరీక్ష రాసేందుకు కనీసం 90 రోజుల సమయం ఇవ్వాలని, ఈ పరీక్షలు అయ్యేంత వరకు ఏపీపీఎస్సీ పరీక్షలు, కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలన్నారు. ఒకే జిల్లాకు ఒకే పేపర్ ఉండేలా చర్యలు తీసు కోవాలన్నారు. గత ఏడు సంవత్సరాల నుంచి డీఎస్సీ నోటిఫికేషన్ లేనందున అభ్యర్థుల వయో పరిమితిని 47కు పెంచాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు గతంలో ఇచ్చిన పర్మినెంట్ క్యాస్ట్ సర్టిఫికెట్స్ అనుమతించాలని కోరారు. కార్య క్రమంలో సమితి సభ్యులు జి.అనిల్‌కుమార్, ఎం.ప్రసన్నకుమార్, కె.విజయకుమార్, ఎ.అం జయ్య, కె.ఓబయ్య పాల్గొన్నారు.

రేపు మున్సిపల్ సమావేశం

చిలకలూరిపేట: పురపాలక సంఘ సాధారణ సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తెలిపారు. మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో నిర్వహించే ఈ సమావేశానికి కౌన్సి లర్లు, సంబంధిత అధికారులు హాజరుకా వాలని కోరారు.

ఫ్యాన్లు అందజేత



నరసరావుపేట: రోగుల కోసం సీలింగ్ ఫ్యాన్లు అందజేసిన ప్రవల్లికా సత్యం ధన్యజీవుడని ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. సోమ వారం ప్రవళిక మెడికల్ యజమాని సత్యం హాస్పిటల్‌కు సుమారు రూ.40వేలు విలువైన 20 సీలింగ్ ఫ్యాన్లను చైర్మన్ సమక్షంలో సూప రింటెంట్ సురేష్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ హాస్పిటల్‌ను దాతల సహాయంతో మరింత అభివృద్ధి చేసి పేద ప్రజల కోసం మెరుగైన వైద్యం అం దించేందుకు కృషిచేస్తామని పేర్కొన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షు లు వనమా సాంబశివరావు, ఏరియా హాస్పి టల్ కమిటీ సభ్యులు నాగవరపు హనుమంత ప్రసాద్, తవ్వా మల్లికార్జునరావు, మిరియాల వెంకట సుబ్బమ్మ, డాక్టర్ కంకణంపాటి భారతీదేవి పాల్గొన్నారు.

ఆధార్ అవస్థలు

- రేషన్ కార్డుకు ఆధార్ అప్‌డేట్ చేయకుంటే రేషన్ కార్డు తొలగిస్తామని హుకుం
- రేపటితో పూర్తికానున్న గడువు
- ఆధార్ సెంటర్లకు సర్వర్ సమస్య
- రోజుల తరబడి లబ్ధిదారుల ప్రదక్షిణలు
- సమయం పెంచాలంటూ అభ్యర్థనలు



బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో పడిగాపులు కాస్తున్న లబ్ధిదారులు

వినుకొండ: కూటమి ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల పేరుతో మళ్లీ ఆధార్ కార్డు అనుసంధానం చేయించుకోవాలనే నిర్ణయం ప్రజలపాలిట శాపం లా మారింది. ఈనెల 30వ తేదీ వరకు ఐదు సం వత్సరాలు దాటిన పిల్లల వేలిముద్రలు అప్‌డేట్ చేయాలని, లేనిపక్షంలో రేషన్‌కార్డులో పేర్లు తొలగి స్తామని చెప్పడంతో లబ్ధిదారులు అధార్‌కార్డు అప్ డేట్ కోసం మీసేవా సెంటర్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. వారాల తరబడి ఆధార్ సెంటర్ల వెంట తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారు.

సర్వర్ల సమస్య తీవ్రం

అయితే మీసేవా కేంద్రాల్లో సర్వర్ లేకపోవటంతో పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ సెంటరులోని ఒకే ఒక్క సెంటరులో సర్వర్ అందుబాటులోకి రావటంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆధార్ అప్డేట్ కోసం లబ్ధిదారులు క్యూ కడుతున్నారు. తీవ్రమైన ఎండలల్లో కూడా సాయంత్రం వరకు పడిగాపులు గాస్తున్నారు. నియోజక వర్గంలోని అన్నీ గ్రామాల నుంచి వినుకొండకు లబ్ధిదారులు తరలి వస్తు న్నారు.

పిల్లా పాపాలతో పడిగాపులు!

సుదూర ప్రాంతాల నుంచి చిన్నపిల్లలతో వచ్చిన మహిళలు ఇబ్బందులు పడుతున్నా రు. తీవ్రమైన ఎండలకు చెట్ల కిందే పసి పిల్ల లతో ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ ఉన్న బల్లలపైనే వారిని నిద్రపుచ్చుతున్నారు. ప్రభుత్వం నూతన కార్డుకి ఆధార్ అప్డేట్ చేయడానికి మరికొంత సమయం ఇవ్వాలని పలువురు లబ్ధిదారులు జిల్లా యంత్రాంగా నికి సూచిస్తున్నారు.



ఆధార్ కేంద్ర వద్ద చెట్లక్రిందనే నిద్రపోతున్న చిన్నారులు

వారం రోజులుగా తిరుగుతున్నాం!



మాది వినుకొండ రూరల్ మండలం తిమ్మాయపాలెం గ్రామం. అయితే ఇటీ వల ప్రభుత్వం రేషన్ కార్డుకు ఆధార్ అప్డేట్ చేయించుకోకపోతే రేషన్ కార్డులో లబ్ధిదా రులు పేర్లు తొలగిస్తామని చెబుతోంది. వారం రోజుల నుంచి ఆధార్ సెంటరు చుట్టూ పిల్లలతో తిరుగుతున్నా. పనికావడం లేదు. ప్రభుత్వ ఆధార్ అప్డేట్ సమయాన్ని పొడిగించాలి.

-బత్తుల మౌనిక, తిమ్మాయపాలెం

అప్‌డేట్‌కు సమయం పెంచాలి



మాది బొల్లాపల్లి మం డలం గత వారం రోజు లుగా ఆధార్ సెంటరు చుట్టూ తిరుగుతూ ఉన్నాం. సర్వర్ పనిచే యకపోవటంతో ఒక్కే ఒక్క సెంటరు కావటంతో రోజూ 100 మం దికి పైగా లబ్ధిదారులు వస్తున్నారు. దీంతో ఆధార్ ప్రక్రియ ఆలస్యం అవుతోంది. ఇప్ప టికైనా ప్రభుత్వం ఆధార్ అప్డేట్‌కు సమయం ఇవ్వాలి. లేకపోతే చాలా నష్టపోతాం

-కవలకుంట మేరీకుమారి, బొల్లాపల్లి మండలం

సచివాలయాల్లో సేవల్లేకుండా చేశారు



ప్రభుత్వం నూతన రేషన్‌కార్డుల పేరుతో లబ్ధిదారులకు సమయం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తోంది. గ్రామ సచివాలయాల సేవలు లేకుండా చేసి మీసేవా కేంద్రాలల్లో ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలనే నిర్ణయంతో ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారు. చిన్నపిల్లలతో ప్రతిరోజూ ఇబ్బందులు పడుతున్నారు.

-బి.సంధ్య మూగచింతలపాలెం

80 మించి చేయలేని స్థితి



ప్రభుత్వం రేషన్ కార్డుకు ఆధార్ కార్డులు వేలుముద్రలు, లేని పిల్లల ఆధార్ అప్డేట్ చేయాని నిర్ణయించినప్పటి నుంచి ఆధార్ సెంటరుకు లబ్ధిదారులు తాకిడి ఒక్కసారిగా పెరిగింది. ప్రతిరోజూ 25 మంది ఆధార్ సేవలు అందించే మేం ప్రస్తుతం 75 నుంచి 80 మంది కార్డులు అప్‌డేట్ చేస్తున్నాం. ప్రభుత్వం సమయం పెంచితే బాగుంటుంది.

-రామబ్రహ్మం, మీసేవ నిర్వాహకుడు

మత గ్రంథాలన్నీ మోక్షాన్ని బోధించేవే

భగవద్గీతను అందరూ విశ్వాసించాలి



నూజెండ్ల: ప్రపంచంలో ఏ మత మూల గ్రంథమైనా మనిషి మోక్షం వైపు పోయే మార్గాన్ని బోధిస్తుందని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి నరసరావుపేట కమిటీ అధ్యక్షుడు ఘడియం పెద్దిరెడ్డి అన్నారు. మండలంలోని ముక్కెళ్ళపాడు, జడ్డావారిపాలెం, భూమాయిపాలెం గ్రామాల్లో హిందూ జ్ఞానవేదిక కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భగవద్గీత ప్రచారం సోమవారం నిర్వహించారు. త్రైత సిద్ధాంతం మతా తీత జ్ఞానం, సర్వమానవాళికి అవసరమైన ఆధ్యా త్మిక సంపద ప్రసాదిస్తోందని, అటువంటి గొప్ప సిద్ధాంతం గూర్చి తెలుసుకోవాలంటే భగవద్గీత, త్రైత సిద్ధాంత గ్రంథాలను చదవాలన్నారు. ఆయ నతో పాటు పగడాల రామయ్య, రమేష్, భాస్క రావు, ఏడుకొండలు, అశోక్, రాజశేఖర్‌రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

నరసరావుపేట ఈస్ట్: సత్తెనపల్లిరోడ్డు పులపులవారి వీధిలోని శ్రీవీరాంజనేయ సహిత శ్రీయోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి దేవాలయ రాతి నిర్మా ణానికి అమెరికాలో నివాసం ఉంటున్న కోరే నరేం ద్రకుమార్, బాలభార్గవి దంపతులు రూ.1,00, 116లు విరాళాన్ని అందించినట్టు ఆలయ కమిటీ ప్రతినిధి కోవూరి శివశ్రీనుబాబు సోమవారం తెలి పారు. ఈ మేరకు విరాళం వివరాలను దాతల బం ధువు ఆకారపు శ్రీనివాసరావు ఆలయ కమిటీ ప్రతి నిధులకు అందచేశారు. ఆలయ పునర్నిర్మాణంలో దాతలు సహకరించాలని కమిటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేసారు.

విద్యాహక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోండి

సీపీఐ కార్యవర్గ సభ్యుడు ఉలవలపూడి రాము



మాట్లాడుతున్న నాయకులు

నరసరావుపేట ఈస్ట్: విద్యాహక్కు చట్టం–2009 ద్వారా కార్పోరేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయింపును సద్వినియోగం చేసు కోవాలని సీపీఐ కార్యవర్గ సభ్యుడు ఉలవలపూడి రాము తెలిపారు. అరండల్‌పేటలోని సీపీఐ కార్యా లయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో రాము మాట్లాడుతూ, చట్టం ద్వారా ప్రైవేటు పాఠశాలల్లో 1వ తరగతి ప్రవేశంలో 25 శాతం సీట్లు పేదలకు కేటాయించారని, 1వ తరగతిలో సీట్లు పొందిన వారికి 10వ తరగతి వరకు ప్రభుత్వమే ఫీజులు చెల్లిస్తుందని వివరించారు. ఎన్నో పోరా టాల ద్వారా సాధించుకున్న విద్యాహక్కు చట్టాన్ని వ్యతిరేకిస్తూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు కోర్టులకు కూడా వెళ్లాయన్నారు. ప్రస్తుత 2025–26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వం ప్రవేశాల ఉత్త ర్వులు జారీ చేసిందన్నారు. పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన తల్లిదండ్రులు వెంటనే సమీపంలోని ఎంఈఓ కార్యాలయంకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, సీపీఐ ఏరియా కార్యదర్శి సి.హెచ్. సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

బుచ్చిబాపన్నపాలెంలో వైభవంగా తిరునాళ్ల



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

రొంపిచర్ల: మండలంలోని బుచ్చిబాపన్నపాలెం గ్రామంలో ఆదివారం రాత్రి నిర్వహించిన శ్రీ అం కమ్మతల్లి తిరునాళ్లలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. శ్రీ అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మహిళలు ఏర్పాటు చేసిన కోలాటం లో పాల్గొన్నారు. రానున్న సంవత్సరం ప్రజలు సుఖసంతోషాలతో, పాడి పంటలతో తులతూ గాలని ఆకాంక్షించారు. తిరునాళ్ల శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట రైతు విభాగ అధ్యక్షుడు అన్నెం పున్నారెడ్డి, మండల పార్టీ అధ్య క్షుడు పునుగోటి శ్రీనివాసరెడ్డి, కోడూరి వెంకటేశ్వర రెడ్డి, పచ్చవ రవీంద్రబాబు తదితరులు ఉన్నారు.

పది విద్యార్థులకు అభినందనలు

వినుకొండ: పదో తరగతిలో టౌన్ ఫస్ట్ సాధించిన గీతాంజలి విద్యార్థులను ప్రభుత్వ చీఫ్‌విప్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అభినందించారు. పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఉజ్వల భవిష్యత్ కోసం కష్టపడి చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, గీతాంజలి డైరెక్టర్ వై.శేషగిరిరావు, ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మట్టి నమూనాల ఆధారంగా పంటల సాగు

మండల వ్యవసాయాధికారి హరిప్రసాద్



మట్టినమూనాలు సేకరిస్తున్న ఏవో హరిప్రసాద్, సిబ్బంది

నాదెండ్ల: మట్టి పరీక్షల ఆధారంగా పంటలు సాగు చేసుకున్నట్లయితే ఆశించిన దిగుబడులు సాధించు కోవచ్చని మండల వ్యవసాయాధికారి ఎ.హరిప్ర సాద్ చెప్పారు. సోమవారం పలు గ్రామాల్లో మట్టి నమూనాలను సేకరించారు. రైతు సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేసవిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 2025–26 ఖరీఫ్ సీజన్‌కు గాను అన్ని గ్రామాల్లో మట్టి నమూనాలు సేకరించను న్నట్లు తెలిపారు. నాదెండ్లలో 200, తూబాడులో 60, చిరుమామిళ్ళ 60, సంకురాత్రిపాడు 75, గొరిజవోలు 70, చందవరం 75, సాతులూరు 120, కనపర్రు 60, ఇర్లపాడు 60, గణపవరం 120 మట్టి నమూనాల సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలి పారు. రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ఆయా గ్రామాల్లో పర్యటించి మట్టి నమూనాలు సేకరించ నున్నట్లు తెలిపారు. మట్టి పరీక్షల ఆధారంగా ఏ పంట ఏ నేలకు అనుకూలం, నేలలో ఉన్న పోషక లోపాలు, ఎరువుల వినియోగం, సూక్ష్మధాతు లోపాల నివారణ సాధ్యమౌతుందన్నారు.

కిశోరి వికాసంపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న ఎంపీడీవో సీతారామయ్య

శావల్యాపురం: కిశోరి వికాసం తమ హక్కులు సమస్యలు వ్యవస్థలపై బాలలకు అవగాహన సాధికారత కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిం దని ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య అన్నా రు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో కౌమార బాలికలను రక్షించటం, అభి వృద్ధి లక్ష్యాలపై వచ్చే నెల 2 నుంచి ప్రారంభం కానున్న సదస్సులపై పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య కార్యకర్తలు, మహిళా పోలీసులకు సమీ క్షనిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కిషోరు బాలికల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపటంతో పాటు ఆరోగ్యం విద్య పోషకా హారం భద్రత సామాజిక అవగాహన ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. బాల్య వివా హాలు నియంత్రణ చేయడానికి గ్రామస్థాయిలో చేయాల్సిన విధివిధానాలను వివరించారు. అనంతరం గ్రామాల వారీగా జరగనున్న కిశోరు బాలికల సదస్సుల పర్యవేక్షణ చేయు విధంగా టీం సభ్యులు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డి పి.సుగుణ.ఏపీవో కె.రామారావు, ఏపీయం జి.వాసుబాబు వివిధ శాఖల అధికా రులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలో 20 మందికి ఉద్యోగాలు



ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు

నరసరావుపేట ఈస్ట్: పల్నాడురోడ్డులోని పీఎన్‌సీ అండ్ కెఆర్ కళాశాలలో సోమవారం హైదరాబా ద్‌కు చెందిన ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీ ఆధ్వర్యం లో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 20 మంది విద్యార్థులు జూనియర్ ఎగ్జిక్యూటివ్, ఎగ్జి క్యూటివ్ ఉద్యోగాలకు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సి పల్ మేజర్ జి.వెంకటేశ్వరరావు తెలిపారు. కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు 47 మంది కెమిస్ట్రీ అర్హత గల విద్యార్థులు హాజరు కాగా వారిలో 20 మంది ఎంపికై నట్టు వివరించారు. ఈసందర్భంగా కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎం.ప్రే మ్‌చంద్ మాట్లాడుతూ, కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థికి తాను డిగ్రీ పూర్తి చేసే సమయానికి ఉద్యోగం, ఉపాధి కల్పించేలా కృషి చేసున్నట్టు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు తమ డిగ్రీ సర్టిఫికెట్లు అందుకున్న వెంటనే ఉద్యోగంలో చేరాల్సి ఉంటుందన్నారు. వీరికి రూ.2.5 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు వార్షిక వేతనం లభిస్తుం దని వివరించారు. విద్యార్థులకు కళాశాల జాయిం ట్ సెక్రటరీ పాలడుగు శ్రీనివాస ప్రసాదు, ప్రిన్సి పల్ మేజర్ వెంకటేశ్వర రావు, అకడమిక్ ప్రిన్సిపల్ కె.హరికృష్ణ, అధ్యాపకులు అభినందించారు.

వేసవి శిక్షణ తరగతులు ఆరంభం



యడ్లపాడులో మాట్లాడుతున్న గంగయ్య చౌదరి

యడ్లపాడు: వేసవి సెలవులను విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా మార్చేందుకు బాసట సామాజిక సాంస్కృతిక వేదిక శ్రీకారం చుట్టింది. మాజీ ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ గంగయ్య చౌదరి, రిటైర్డ్ లెక్చరర్ జొన్నలగడ్డ శేషయ్య ముఖ్య అతిథులుగా హాజరై వేసవి శిక్షణ తరగతులు సోమ వారం ప్రారంభించారు. స్థానిక నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఏర్పాటు చేసిన తొలిరోజు కార్యక్ర మానికి విద్యా కమిటీ కన్వీనర్ కల్లూరు శ్రీనివాసరావు (వాసు) అధ్యక్షత వహించారు. అనంతరం అతిథులు పిల్ల లకు మార్గనిర్దేశనం చేశారు. 'పిల్లలు తమ ఇష్టమైన రంగాల్లో శిక్షణ పొంది, నూతన ఆలోచనలు, ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలన్నారు. ఇలాంటి శిక్షణ శిబిరాలు పిల్లల్లో మానసిక స్థైర్యం పెంచి, భవిష్యత్తులో సామాజిక నాయకు లుగా తీర్చిదిద్దుతాయి' అని ఉద్ఘాటించారు. విద్యార్థుల్లో సృ జనాత్మకతను పెంపొందించడమే లక్ష్యంగా చేపట్టిన బాసట సభ్యులను అభినందించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి 200 మంది విద్యార్థులు శిక్షణ తరగతు లల్లో ఆసక్తిగా పాల్గొన్నారు. శిక్షణ ప్రారంభ సందర్భంగా ప్రతి విద్యార్థికి నోట్‌బుక్, పెన్ను బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో బాసట అధ్యక్షులు నూతలపాటి కాళిదాసు, కార్యదర్శి సామినేని శ్రీనివాసరావు, సభ్యులు కేత రామబ్ర హ్మం, ముత్తవరపు రవీంద్రబాబు, పోపూరి శ్రీనివాసరావు,



వినుకొండ శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు



వేసవి తరగతుల శిక్షణకు హాజరైన విద్యార్థులు

రావి సురేష్ బాబు, బందెల పీటర్, లింగరావు పాలెం జడ్పీ హైస్కూల్ పర్యవేక్షకులు నంబూరి శివరామకృష్ణ, పారిశ్రా మికవేత్త నంబూరి శ్రీనివాసరావు, నారాయణ స్కూల్ డైరెక్టర్ పోపూరి వెంకటేశ్వర్లు, స్కూల్ ప్రిన్సిపల్ చెరుకూరి సృ జన, వేసవి శిక్షణ ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వినుకొండలో...

వినుకొండ: ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ, ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు వినుకొండ శాఖ గ్రంథాలయం నందు 28వ తేదిన నుండి జూన్ 6 వరకు 40 రోజులు పాటు వేసవి శిక్షణ శిబి రాలు నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి భూక్యా బద్రి నాయక్ తెలియజేశారు. ఈ వేసవి శిక్షణ శిబిరా లలో విద్యార్థిని విద్యార్థులకు కథలు చెప్పడం, కథలు చది వించడం, బుక్ ఎగ్జిబిషన్, వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్, వకృత్వం, స్పోకెన్ ఇంగ్లీష్, పేపర్ క్రాఫ్ట్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విను కొండ పట్టణ విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బొల్లాపల్లిలో...

బొల్లాపల్లి : వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసు కోవాలని బొల్లాపల్లి శాఖ గ్రంథాలయ అధికారి ఆర్. సేవా నాయక్ తెలిపారు. జిల్లా గ్రంథాలయ శాఖ ఆదేశాల మేరకు బొల్లాపల్లి శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి సేవా నాయక్ మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరం జూన్ 6వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ప్రతి రోజూ ఉదయం 8గంటల నుంచి 11 గంటల వరకు గ్రంథాలయం పనివేళలని తెలిపారు. గ్రంథాలయాల్లో వివిధ రకాల పుస్త కాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వేసవిలో విద్యార్థులు పుస్తక పఠనానికి అలవాటు పడాలని సూచిం చారు. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెంపొందుతుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొ న్నారు.



నాదెండ్లలో చిన్నారులతో గ్రంథాలయాధికారి శ్రీనివాసరావు



బొల్లాపల్లి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులు, గ్రంథాలయ అధికారి

నాదెండ్ల మండలంలో...

నాదెండ్ల: మండల కేంద్రమైన నాదెండ్ల శాఖా గ్రంథాలయం లో వేసవి విజ్ఞాన శిబిరాలు ప్రారంభమయ్యాయి. సోమ వారం నుంచి జూన్ 6వ తేదీ వరకూ ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకూ ఐదేళ్ళ నుంచి పదిహేనేళ్ళలోపు వయస్సు గల చిన్నారులకు నిర్వహించనున్నారు. ఈ సంద ర్భంగా శాఖా గ్రంథాలయాధికారి రావూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ వేసవి సెలవులను విద్యార్థులు సృజనాత్మకత పెంచుకునేందుకు అవకాశంగా మార్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఇష్టమైన రంగాల్లో శిక్షణ పొంది నూతన ఆలోచనలు, ఆవిష్కరణల దిశగా అడుగులు వేయా లన్నారు. దీంతో విద్యార్థుల్లో మానసిక స్థైర్యం, సృజనాత్మ కత పెంపొందించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.